క్లుప్తంగా

అత్త కోసం కోడళ్ల ప్రచారం



ఇంటింటి ప్రచారం చేస్తున్న సునీతారెడ్డి కోడళ్లు, బీఆర్ఎస్ నాయకులు

నర్సాపూర్ రూరల్: అత్త కోసం కోడళ్లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమవారం నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతా రెడ్డి తరఫున ఆమె కోడళ్లు రుత్వికరెడ్డి, దివ్య రెడ్డి, శైలశ్రీరెడ్డి, రమారెడ్డి, రిషిమిక రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి, కారు గుర్తుకు ఓటేసి తమ అత్తను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుసుజ, బీఆర్ఎస్ నాయకులు అశోక్‌గౌడ్, పంబల భిక్షపతి, కుమ్మరి నగేశ్, రాజుయాదవ్, ఆంజనేయులుగౌడ్, బాల్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, నగేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ బలగాల కవాతు



కవాతు చేస్తున్న బలగాలు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రం నిజాంపేటలో సోమవారం సీఐ లక్ష్మీబాబు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో కేంద్ర బలగాలతో గాంధీ విగ్రహం నుంచి నూతన బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వేణు గోపాల్, కానిస్టేబుల్ నవీన్, కృష్ణ, వినోద్, అమని, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

ఆలయంలో సామూహిక వ్రతాలు



చేగుంటలో సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని మహంకాళి ఆలయంలో సోమవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 30 జంటలు సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించినట్లు ఆలయ అర్చకుడు రాఘవేంద్రశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రేగోడ్(మెదక్): జోగిపేటలో సోమవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు రేగోడ్ మండలంలోని ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు వాహనాల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రవీందర్, సర్పంచ్‌లు నిర్మల హన్మంతు, సిద్దారెడ్డి, విజయలక్ష్మీ గుర్నాథ్‌రెడ్డి, తుక్కారాం నాయక్, అనీత ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని జంగరాయి గ్రామ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, దేవేందర్‌రెడ్డి సమక్షంలో జంగరాయి గ్రామ వార్డు సభ్యులు రాజన్నగారి శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మరబోయిన నర్సింలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు సంజీవరెడ్డి, ప్రభాకర్ ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న జంగరాయి గ్రామ కాంగ్రెస్ నాయకులు

వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

జిల్లా వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి పూజలు ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో, ఇంటి వద్ద మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి, దీపాలు వెలిగించారు.



కొడిపల్లి(నర్సాపూర్): తునికి నల్లపోచమ్మ ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు



తూప్రాన్‌లోని శివాలయంలో..



చాముండేశ్వరీ ఆలయంలో..



నర్సాపూర్ రూరల్: రుస్తుంపేటలో ..



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్‌లో ..



పెద్దశంకరంపేట(మెదక్): విరలేశ్వరాలయంలో..



పెద్దశంకరంపేట(మెదక్): కొప్పోల్‌లో..



చేగుంట హనుమాన్ ఆలయంలో దీపాలు వెలిగించిన మహిళలు



రేగోడ్(మెదక్): పల్లకి సేవలో శివస్వాములు

కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

నారాయణఖేడ్ కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డి



మాట్లాడుతున్న సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే నారాయణఖేడ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజీవ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దశంకరంపేట, దానంపల్లి, ముసాపేట, బూర్గుపల్లి, మక్తలక్ష్మాపూర్, కోళాపల్లి, కట్టెల వెంకటాపూర్ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పల్లెలు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీనే భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే ఆరు హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మధు, సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు నారాగౌడ్, రాజేందర్‌గౌడ్, ఆర్.ఎన్.సంతోష్, దేవేందర్, జైహింద్‌రెడ్డి, రాములు, పెరుమాండ్లు, సంగమేశ్వర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారే

నారాయణఖేడ్ బీజేపీ అభ్యర్థి జనవాడె సంగప్ప

పెద్దశంకరంపేట(మెదక్): తెలంగాణలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారేనని నారాయణఖేడ్ బీజేపీ అభ్యర్థి జనవాడె సంగప్ప అన్నారు. సోమవారం పెద్దశంకరంపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కమలం గుర్తుకే ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ ఎంతగానో కృషి చేస్తుందని, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేపట్టిన సంక్షేమ పథకాలను ఆదరించి తనను నారాయణ ఖేడ్ ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్, ఖేడ్ నాయకులు పత్రి రామకృష్ణ, శ్రావణ్‌కుమార్, కృష్ణ, సురేశ్, అనిల్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



పెద్దశంకరంపేటలో ప్రచారం చేస్తున్న బీజేపీ అభ్యర్థి సంగప్ప

గోశాలకు పశుగ్రాసం అందజేత



గోశాలకు పశుగ్రాసం అందిస్తున్న సర్పంచ్ బాబురావు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని దొంతి వేణుగోపాలస్వామి ఆలయ గోశాలకు దాత సోమవారం పశుగ్రాసం అందజేశారు. మండల పరిధిలోని ఉసిరికపల్లి సర్పంచ్ బాబురావు ఎండు గడ్డి కట్టలు గోశాల నిర్వాహకులకు అందజేశారు. గోశాల నిర్వహణ దాతల సహాయంతో జరుగుతుందని, దాతలు విరివిగా వస్తు, ధన రుపంలో సాయం అందించాలని వారు కోరారు.

ముదిరాజ్‌ల మద్దతు కేసీఆర్‌కే..

కొండపాక(గజ్వేల్): సీఎం కేసీఆర్‌కే మా మద్దతు అంటూ కొండపాక 200 ముదిరాజ్ కుటుంబాలు ఏకగ్రీవ తీర్మాన ప్రతిని సంఘం అధ్యక్షుడు గణపురం మల్లేశం డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డికి అందజేశారు. సోమవారం పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. అనంతరం దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందేలా చూడటం బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, సర్పంచ్ మాధురిరెడ్డి, నాయకులు మంచాల కనకరాంలు, ఆరుట్ల కనకయ్య, మహిపాల్ రెడ్డి, రేపాక స్వామి, నల్ల యాదగిరి, నర్సింలు ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే కొండపాక, క్రాంతినగర్, వడ్డెర కాలనీల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



మాట్లాడుతున్న చిట్టి దేవేందర్‌రెడ్డి

కుమారుడికి తలకొరివి పెట్టిన తల్లి

చేగుంట(తూప్రాన్): కొడుకుకి తల్లి తలకొరివి పెట్టిన సంఘటన మండలంలోని అనంతసాగర్‌లో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చౌడం ఉదయ్‌కృష్ణ(22) మానసిక సమస్యతో బాధపడుతూ.. ఆదివారం రాత్రి ఉరి వేసుకొని మృతి చెందాడు. సోమవారం అంత్యక్రియలు నిర్వహించగా, తండ్రి రాంచంద్రం గతంలోనే మృతి చెందడంతో తల్లి కళావతి కొడుకుకు తలకొరివి పెట్టాల్సి వచ్చింది.

కాంగ్రెస్‌లో చేరికలు

శివ్వంపేట(నర్సాపూర్): మండలకేంద్రానికి చెందిన శేరిపల్లి నరేశ్‌తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, నవీన్‌గుప్తా, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణగౌడ్, గణేశ్, రవిగౌడ్ తదితరులు ఉన్నారు.

జోరుగా ఇంటింటి ప్రచారం

కొల్చారం(నర్సాపూర్): అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మంగళవారం 5 గంటలకు ముగియనుండటంతో ప్రధాన పార్టీలు మండలంలోని గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశాయి. ఇంటింటికి తిరుగుతూ తమ అభ్యర్థికి ఓటు వేయాలంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

బగలాముఖీ ఆలయంలో విశేష పూజలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ శక్తిపీఠంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం విశేష పూజలు చేశారు. వేద పండితుడు, బగలాముఖీ ఉపసాకుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్ అన్నదానం చేశారు. నర్సాపూర్ సివిల్ జడ్జి అనిత అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

వ్యక్తి మృతి

నర్సాపూర్ రూరల్: చేపలు పట్టేందుకు వెళ్లిన వ్యక్తి మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండలంలోని రెడ్డిపల్లిలో ఆలస్యంగా సోమవారం వెలుగులోకి వచ్చింది. రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మహమూద్ (25) అనే యువకుడు ఈనెల 23న చేపలు పట్టేందుకు ఖాజీపేట సమీపంలోని కాశేశ్వరం కాల్వకు వెళ్లాడు. తిరిగి మళ్లీ ఇంటికి రాలేదు. ఆదివారం ఉదయం కాశేశ్వరం కాల్వ నీటిలో మృతదేహం కనిపించింది. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలుపారు.

కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరు

నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి రాజిరెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): నర్సాపూర్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధిక స్థానాలు గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందుకు ప్రచార సమయంలో ప్రజల నుంచి స్వచ్ఛందంగా వస్తున్న ప్రజాధారణ చక్కటి నిదర్శనమన్నారు. వెల్దుర్తి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఆయన ప్రచారం నిర్వహించారు. సోనియా ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు అద్భుతంగా ఉన్నాయని, అధికారంలోకి రాగానే అన్ని పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ప్రచారంలో వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, మండలాధ్యక్షుడు మహేశ్‌రెడ్డి, నరెందర్‌రెడ్డి, మల్లేశం, నర్సింహరెడ్డి, వెంకట్‌రెడ్డి, శేఖర్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.



కుకునూర్‌లో రాజిరెడ్డికి ఘనస్వాగతం పలుకుతున్న ప్రజలు, కార్యకర్తలు

భర్త కోసం భార్య ప్రచారం

నర్సాపూర్ రూరల్: మండలంలోని చిన్నచింతకుంట తదితర గ్రామాల్లో నర్సాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి భార్య శైలజారెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి తన భర్తను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

చేసిన పనులు గుర్తుంచుకోవాలి

నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి



శివ్వంపేట(నర్సాపూర్): ప్రసంగిస్తున్న సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు గుర్తుంచుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రం శివ్వంపేటతో పాటు గూడూర్, ఎదుల్లాపూర్, తిమ్మాపూర్, చిన్నగొట్టిముక్ల, చండీ, బిజ్లిపూర్, గంగాయిపల్లి, సికింద్లాపూర్, లచ్చిరెడ్డిగూడం, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సమావేశాల్లో వారు మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు రుణపడి కారు గుర్తుకు ఓటు వేసి, గెలిపిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం వారిని శివ్వంపేటలో భారీ దండాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రామిరెడ్డి, కేహెచ్ఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ కల్లూరి హన్మంత్‌రావు, సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, కీర్తన, స్వరాజ్యలక్ష్మీ, బాలమణి, ఉమా, ఎంపీటీసీ దశరథ్, నర్సింహారెడ్డి, నాయకులు ఉన్నారు.

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ధర్మాసాగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డిని గెలిపించాలని కోరుతూ నాయకులు ప్రచారం నిర్వహించారు.

మనోహరాబాద్(తూప్రాన్): నర్సాపూర్‌లో సునీతా రెడ్డి గెలుపు కోసం జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేణుకుమార్, శివ్వంపేట్ మాజీ జెడ్పీటీసీ నారాయణగౌడ్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.

ప్రలోభాలకు గురిచేస్తున్న బీఆర్ఎస్ నేతలు

మనోహరాబాద్(తూప్రాన్): గజ్వేల్‌లో బీజేపీ నుంచి ఈటల రాజేందర్ రాకతో కేసీఆర్ ఓటమి ఖాయమైందని, అందుకే సీఎం కేసీఆర్ కోసం గ్రామాల్లో ప్రజలను బీఆర్ఎస్ నాయకులు ప్రలోభాలకు గురి చేస్తున్నారని బీజేపీ మండల నాయకులు ఆరోపించారు. సోమవారం మండలంలోని కూచారం వద్ద విలేకరుల సమావేశంలో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు మల్లేశ్, నాయకులు మాట్లాడుతూ.. మోదీ రాకతో వారి ఓటమి ఖాయమైందన్నారు. దీంతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని అన్నారు. లింగారెడ్డిపేట్‌లో ఏకంగా ఓ బీఆర్ఎస్ నేత ప్రజల వద్ద నిమ్మకాయలు పెట్టి, ఓట్లు అడుగుతున్నారని ఆరోపించారు. ఏది ఏమైనా ఈటల విజయం ఖాయమని అన్నారు. కాగా ఎన్నికలకు విరుద్ధంగా ఇలాంటి పనులు చేస్తే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, కూచారం సర్పంచ్ జక్కిడి నరేందర్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, కుమ్మరి నాగరాజు, బాలరాజు, భిక్షపతి, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



పెద్దశంకరంపేటలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ మరోసారి బీఆర్ఎస్ పార్టీని, నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా భూపాల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సోమవారం పేటతో పాటు ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. పేటలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎంపీటీసీ వీణసుభాష్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జంగం రాఘవులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పున్నయ్య, ఆసూరి వంశీ, వినీల్, దేవేందర్ తదితరులు ఉన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిన కాంగ్రెస్ నాయకులు



కొల్చారం నుంచి ఆత్మీయ సమ్మేళనానికి వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు



కొడిపల్లి నుంచి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని గొట్టిముక్కల గోమారంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, తమ అభ్యర్థి రాజిరెడ్డి భారీ మెజార్టీతో గెలవబోతున్నారన్నారు.

కొడిపల్లి(నర్సాపూర్): ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖార్గే పాల్గొనే కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనానికి కొడిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస రావు, మాజీ యూత్ అధ్యక్షుడు చంద్రం కృష్ణాగౌడ్, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

శేరిపల్లి రహదారి పనులు ప్రారంభం

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి నుంచి శేరిపల్లి వెళ్లే రోడ్డు పనులను సోమవారం ప్రారంభించారు. నార్సింగి నుంచి శేరిపల్లి వైపు వెళ్లే రహదారి పనులు గన్నేరువాగు వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులతో ఆటంకం ఏర్పడి, రోడ్డు గుంతలమయమైంది. ఇప్పటికే నార్సింగి నుంచి గన్నేరువాగు వరకు సీసీ రోడ్డు పనులు చేయగా, బ్రిడ్జి నుంచి కిలోమీటరు వరకు బీటీరోడ్డు పనులు నిలిపివేశారు. దీంతో రాకపోకలు సాగించే వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయంపై గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు ప్రారంభించాలని కోరారు. దీంతో సోమవారం మిగిలిపోయిన రోడ్డు పనులను పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్ ముందుకు వచ్చి పనులు ప్రారంభించారు. రాకపోకలు సాగించేందుకు మెరుగైన సౌకర్యం ఏర్పడుతుందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



రోడ్డును చదును చేస్తున్న దృశ్యం